https://teluguislam.net



# 2వ కార్యం: సద్వర్తన

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సద్వర్తనను ప్రశంసించారు, త్రాసులో దాని గొప్ప పుణ్యాన్ని, ఘనతను స్పష్టంగా తెలిపారు. అందుకే ఆయన సల్లల్లాహు అలైహి వసల్లం సద్వర్తన గురించి అల్లాహ్ ను అర్థించేవారు, దుష్ప్రవర్తన నుండి అల్లాహ్ శరణు కోరేవారు.

ప్రవక్త ﷺ ఇలా తెలియజేశారని, అబూ దర్దా రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః

مَا شَيْءٌ أَثْقَلُ فِي مِيزَانِ الْمُؤْمِنِ يَوْمَ الْقِيَامَةِ مِنْ خُلُقٍ حَسَنٍ، وَإِنَّ اللهَ لَيُبْغِضُ الْفَاحِشَ الْبَذِيءَ

**"ప్రళయదినాన విశ్వాసి త్రాసులో సద్వర్తన కంటే బరువైన వస్తువు మరొకటి ఉండదు. నిశ్చయంగా అల్లాహ్ దుర్భాషలాడేవాడిని, బూతు పలికేవాడిని అసహ్యించుకుంటాడు"**. (తిర్మిజి 2002, అబూదావూద్ 4799, ఇబ్నుహిబ్బాన్ 5693, బైహఖీ 20587, సహీహుల్ జామిః అల్బానీ 5632).

ఆయనే ఉల్లేఖించిన మరో ఉల్లేఖనం ఇలా ఉందిః

أَثْقَلُ شَيءٍ فِي الْمِيزَانِ الْخُلُقُ الْحَسَن

**"త్రాసులో అన్నిటికంటే బరువైన వస్తువు ఉత్తమ నడవడికయే"**. (ఇబ్ను హిబ్బాన్ 481, అహ్మద్ 6/ 452, సహీహుల్ జామిః అల్బానీ 134).

మరో ఉల్లేఖనంలో ఉంది, ప్రవక్త ﷺ తెలిపారు:

مَنْ أُعْطِيَ حَظَّهُ مِنَ الرِّفْقِ فَقَدْ أُعْطِيَ حَظَّهُ مِنَ الْخَيْرِ، وَمَنْ حُرِمَ حَظَّهُ مِنَ الرِّفْقِ، فَقَدْ حُرِمَ حَظَّهُ مِنَ الْخَيْرِ، أَثْقَلُ شَيْءٍ فِي مِيزَانِ الْمُؤْمِنِ يَوْمَ الْقِيَامَةِ حُسْنُ الْخُلُقِ، وَإِنَّ اللهَ لَيُبْغِضُ الْفَاحِشَ الْبَذِيَّ

https://teluguislam.net



**"ఎవరికి మెతకవైఖరిలోని కొంత భాగం ప్రాప్తమయిందో అతనికి మంచితనం, మేలు కొంత వరకు ప్రాప్తమయినట్లే. మరెవరైతే మెతకవైఖరిలోని కొంత భాగాన్ని కూడా నోచకోలేదో అతనికి అంత మేలు కూడా ప్రాప్తం కాలేదన్న మాట. ప్రళయదినాన విశ్వాసి త్రాసులో బరువుగల వస్తువు ఉత్తమ నడవడిక. నిశ్చయంగా అల్లాహ్ దుర్భాషలాడేవాడిని, బూతు పలికేవాడిని అసహ్యించుకుంటాడు".** (అదబుల్ ముఫ్రద్: బుఖారి 464, సహీ అదబుల్ ముఫ్రద్: అల్బానీ 361, బైహఖీ 20587, ఇబ్ను హిబ్బాన్ 5695).

ముల్లా అలీ ఖారీ రహిమహుల్లాహ్ చెప్పారుః అల్లాహ్ కు అసహ్యకరమైన ప్రతీది బరువు రహితంగా, విలువ లేనిది, అలాగే అల్లాహ్ కు ఇష్టమైన, ప్రీతికరమైన ప్రతీది అతని వద్ద చాలా గొప్పది. అల్లాహ్ అవిశ్వాసుల, సత్యతిరస్కారుల విషయంలో ఇలా చెప్పాడుః "**మేము ప్రళయదినాన వారి త్రాసును బరువుగా చేయము**''. (**కహఫ్ 18:105**). ప్రఖ్యాతిగాంచిన ఓ హదీసులో ఇలా ఉందిః **"రెండు పదాలున్నాయి, అవిః నాలుకపై చాలా సులభంగా, త్రాసులో బరువుగా ఉన్నాయి మరియు కరుణామయునికి చాలా ప్రియమైనవి కూడా. అవేః సుబ్ హానల్లాహి వబిహందిహీ సుబ్ హానల్లాహిల్ అజీం"**. (మిర్ఖాతుల్ మఫాతీహ్ షర్హు మిష్కాతుల్ మసాబీహ్: ముల్లా అలీ ఖారీ 8/ 809).

ఉత్తమ నడవడిక అలవర్చుకొనుటకు అధికంగా దోహదపడే విషయాలు ఇవిః ఖుర్ఆన్ పారాయణం ఎక్కువగా చేయడం, వాటి భావార్థాలను గ్రహించడం, పుణ్యపురుషుల సన్నిధిలో ఉండడం, వారికి సన్నిహితులుగా ఉండడం, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హదీసులను పఠించడం, ఇంకా సద్వర్తన ప్రసాదించాలని అల్లాహ్ ను వేడుకోవడం. ఇబ్ను మస్ఊద్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అద్దంలో చూసినప్పుడు ఇలా అనేవారుః **اللَّهُمَّ كَمَا حَسَّنْتَ خَلْقِي فَحَسِّنْ خُلُقِي**

https://teluguislam.net



**అల్లాహుమ్మ కమా హస్సంత ఖల్ఖీ ఫహస్సిన్ ఖులుఖీ "ఓ అల్లాహ్! నీవు నా సృష్టిని (ఆకారాన్ని) సరిదిద్దినట్లు నా నడవడికను కూడా సరిదిద్దు"**. (ఇబ్ను హిబ్బాన్ 959, అహ్మద్ 1/ 403, అబూ యఅ్‌లా 5075, సహీహుల్ జామిః అల్బానీ 1307. షేఖ్ అల్బానీ రహిమహుల్లాహ్ ఇర్వాఉల్ ఘలీల్74లో వ్రాసారు: అద్దం చూస్తూ దుఆ చదవాలని వచ్చిన హదీసులన్నీ జఈఫ్, అయితే సామాన్య స్థితుల్లో చదవవచ్చును).

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా దుఆ చేసేవారని ఖుత్బా బిన్ మాలిక్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః

اللَّهُمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنْ مُنْكَرَاتِ الأَخْلاَقِ، وَالأَعْمَالِ وَالأَهْوَاءِ

**అల్లాహుమ్మ ఇన్నీ అఊజు బిక మిన్ మున్‌కరాతిల్ అఖ్లాఖి వల్ అఅ్‌మాలి వల్ అహ్వా. "ఓ అల్లాహ్! దుష్ ప్రవర్తన నుండి, దుష్కార్యాల నుండి మరియు చెడు కోరికల నుండి నీ శరణులోకి వస్తున్నాను"**. (తిర్మిజి 3591, ఇబ్ను హిబ్బాన్ 960, హాకిం 1949, సహీహుల్ జామిః అల్బానీ 1298).

తెలుసుకోండి! విశ్వాసుల్లో సంపూర్ణ విశ్వాసం గలవారు; తమ సద్వర్తనలో అతిఉత్తమంగా ఉన్నవారే. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారని అనస్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః

أَكْمَلُ الْمُؤْمِنِينَ إِيمَانًا أَحْسَنُهُمْ خُلُقًا، وَإِنَّ حُسْنَ الْخُلُقِ لَيَبْلُغُ دَرَجَةَ الصَّوْمِ وَالصَّلاَةِ

**"విశ్వాసుల్లో సంపూర్ణ విశ్వాసం గలవారు అతిఉత్తమ సద్వర్తన గలవారే, నిశ్చయంగా ఉత్తమ నడవడిక నమాజ్, ఉపవాసాల స్థానానికి చేరుకుంటుంది"**. (సహీహుల్ జామిః అల్బానీ 1578, బజ్జార్ 7445, అబూయాలా 4166).